




నల్లబెల్లి: బజ్జుతండాలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు, నెక్కొండ: మాట్లాడుతున్న సంగని సూరయ్య, జాటోత్ రమేశ్, ఖానాపురం: సమావేశంలో మాట్లాడుతున్న రామస్వామి, చెన్నారావుపేట: కార్యకర్తలతో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

# పెద్ది గెలుపు తథ్యం.. మెజార్టీపైనే దృష్టి

- సంక్షేమ పథకాలను ప్రతి ఓటరుకూ వివరించాలి
- కాంగ్రెస్, బీజేపీ అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి
- ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు
- గ్రామాల్లో క్లస్టర్ సమావేశాలు

నల్లబెల్లి, అక్టోబర్ 20: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు తథ్యమని, మెజార్టీపైనే దృషి సారిస్తున్నట్లు ప్యాక్స్ చైర్మన్, బీఆర్‌ఎస్ ఎన్నికల కమిటీ మండల కన్వీనర్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు అన్నారు. మండలంలోని బజ్జుతండా, గుండ్లపహాడ్‌లో శుక్రవారం క్లస్టర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన హాజరై నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని కార్యకర్తలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రతి ఓటరుకూ వివరించాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యేలా కార్యకర్తలు, నాయకులు వివరించాలని సూచించారు. సమావేశంలో నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, నాయకులు గందె శ్రీనివాస్‌గుప్తా, యూత్ మండల అధ్యక్షుడు డీ కృష్ణ, కార్యదర్శి అఖిల్, ఇంగ్లి శివాజీ, మోహన్ రెడ్డి, గ్రామాధ్యక్షుడు కల్వల భగీరథ, చిన్నా పాల్గొన్నారు.

**'సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'**

దుగ్గొండి: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, నర్సంపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్‌ఎస్ నర్సంపేట డివిజన్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని రేఖంపల్లి, గిర్నిబావిలో ఆ పార్టీ యూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ప్రతినిధులు, గ్రామ యూత్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ పెద్ది గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కోరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ గెలుపు కోసం యువజనులు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, రేఖంపల్లి, గిర్నిబావి సర్పంచ్‌లు ఇమ్మడి యుగేంధర్, కూస సమతా రాజు, ఎంపీటీసీలు రంపీస సోనీ రతన్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మంద శ్రీనివాస్, ఉప సర్పంచ్ నర్సింహస్వామి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు నీరటి మురళి, గోళి రవి తదితరులు పాల్గొన్నారు.

**'బీఆర్‌ఎస్‌కు భారీ మెజార్టీ అందించాలి'**

నెక్కొండ: బీఆర్‌ఎస్‌కు మండలంలో భారీ మెజార్టీ అందించడమే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు సంగని సూరయ్య, ఎంపీపీ జాటోత్ రమేశ్, సొసైటీ చైర్మన్ మారం రాము కోరారు. చంద్రుగొండ, బంజరుపల్లిలో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గాన్ని అనతికాలంలోనే అన్ని విధాలా అభివృద్ధి చేశారన్నారు. డివిజన్ ప్రజల ఎన్నో ఏళ్లనాటి కలలను సాకారం చేసిన ఎమ్మెల్యేను మరోసారి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలపై ఉందన్నారు. గెలుపు ఖాయమైనప్పటికీ అధిక మెజార్టీ కోసం కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్, సీనియర్ నాయకులు కొమ్ము రమేశ్‌యాదవ్, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్‌రావు, మండల నాయకులు దొణికెన సారంగపాణి, గుంటుక సోమయ్య, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం**

ఖానాపురం: బీఆర్‌ఎస్ సర్కారుతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, బీఆర్‌ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. ధర్మారావుపేటలో శుక్రవారం ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, మంగళవారిపేటలో రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలోనే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. పాకాలకు గోదావరి జలాలు తీసుకొచ్చారని కొనియాడారు. ఏజెన్సీ గ్రామమైన ఉమ్మడి మంగళవారిపేట పరిధిలోని అన్ని తండాలకు బీటీరోడ్లు వేయించారన్నారు. పాకాల జలాలను మంగళవారిపేటకు రప్పించి సస్యశ్యామలం చేయాలంటే మరోసారి పెద్దిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, వెన్ను శ్రుతి, పూర్ణచందర్, సమ్మయ్య, లావుడ్యా రమేశ్‌నాయక్, ఉపేందర్, బానోత్ శ్రీనివాస్, రాదారపు అశోక్, జలగం బాబు పాల్గొన్నారు.

**పెద్దిని మరోసారి గెలిపించుకోవాలి**

చెన్నారావుపేట: బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి నర్సంపేట ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీఆర్‌ఎస్ ఎన్నికల మండల ఇన్‌చార్జి రాయుడి రవీందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సర్పంచ్ కుండె మల్లయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ పత్తినాయక్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, యూత్ మండల కన్వీనర్ కంది కృష్ణచైతన్యరెడ్డి, ఎంపీటీసీ ధరావత్ శ్రీను, సర్పంచ్ కుమారస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### వ్యవసాయ మార్కెట్‌కు పండుగ సెలవులు

నర్సంపేట, అక్టోబర్ 20: నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులపాటు సెలవులు ఇస్తున్నట్లు సెక్రటరీ ప్రసాదరావు ప్రకటించారు. 22 నుంచి 25వ తేదీ వరకు సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. రైతులు గమనించి పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకురావొద్దని కోరారు. 26న నుంచి యథావిధిగా మార్కెట్‌లో కార్యకలాపాలు జరుగుతాయని తెలిపారు.

### పోస్టాఫీసు ఉద్యోగుల శ్రమదానం

నర్సంపేట, అక్టోబర్ 20: పరిసరాల శుభ్రత పాటించడం వల్ల ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని నర్సంపేట పోస్ట్‌మాస్టర్ దార్ల రాజేందర్ అన్నారు. పట్టణంలోని పోస్టాఫీసులో శుక్రవారం ఉద్యోగులు శ్రమదానం చేశారు. వరంగల్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ నర్సింహస్వామి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేశ్ ఆదేశాల మేరకు పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ రాజన్, సురేశ్, అశోక్, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, రత్నాకర్, రాజశేఖర్, నరేశ్, సతీశ్, అఫ్రోజ్, యశ్వంత్ పవన్, సంపత్‌కుమార్, కల్పన, అనూష, రవళి, కృష్ణ, రవి, నాగేందర్, ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రం పరిశీలన

నర్సంపేటరూరల్, అక్టోబర్ 20: పర్శనాయక్‌తండాలో పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం అధికారులు పరిశీలించారు. ఆర్‌ఐ యూసుఫ్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ పర్శనాయక్‌తండా పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు. వారి వెంట కార్యదర్శి రజాక్‌మియా ఉన్నారు.

### పంచాయతీ కార్యదర్శి ఉదారత

నల్లబెల్లి, అక్టోబర్ 20: తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ సిబ్బందికి పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్ చేయించి కార్యదర్శి రాజు మానవత్వాన్ని చాటుకున్నాడు. నంది గామ కార్యదర్శి వద్ది రాజు తన కూతురు కనీషాపటేల్ పుట్టిన రోజును పురస్కరించుకొని జీపీ మల్టీపర్పస్ వర్కర్లకు తన సొంత డబ్బులతో పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్ చేయించి శుక్రవారం ఎంపీవో కూచన ప్రకాశ్ చేతులమీదుగా పత్రాలు అందించారు.



పత్రాలు అందజేస్తున్న ఎంపీవో ప్రకాశ్

## దివ్యాంగులకు సీఎం కేసీఆర్ అండ



బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్న దివ్యాంగులు

దుగ్గొండి, అక్టోబర్ 20: దివ్యాంగులకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పీఆర్డీ) ఇండియా జిల్లా అధ్యక్షుడు అడ్డా రాజు అన్నారు. మైసంపల్లిలో శుక్రవారం ఎన్పీఆర్డీ మండలాధ్యక్షుడు చింతా కుమారస్వామి అధ్యక్షతన దివ్యాంగుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా ఉంటామని దివ్యాంగులు ప్రతిజ్ఞ చేసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అడ్డా రాజు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనివిధంగా రాష్ట్రంలోని 46 వేల మంది దివ్యాంగులకు సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్లు అందిస్తున్నారని కొనియాడారు. మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే దివ్యాంగుల పింఛన్‌ను రూ. 6016 వరకు పెంచుతామని మ్యానిఫెస్టోలో ప్రకటించడం హర్షణీయమన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం ఎన్పీఆర్డీ ఇండియా మండల ఉపాధ్యక్షుడు కోకటి పోచాలు, పిట్టల రమేశ్, ఇటుకాల అనిల్, కోటి అనిత, నగేశ్, సురేశ్, రాజు, పెద్ద రమేశ్, రాజన్న రవళి, రాజబాబు, నాగరాజు, దుడ్డె జీవన్, కందికొండ రాజ్‌కుమార్, ఎండీ బాబు, తోకల సంపత్, రేణుకుంట్ల సరిత, జనగాం నాగమణి, బండి కుమారస్వామి పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి



ఇటుకాలపల్లిలో పత్తి పంటను పరిశీలిస్తున్న ఉషాదయాళ్, సారంగం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 20: రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు విధిగా పాటించాలని జేడీఏ ఉషాదయాళ్, ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం కన్సల్టెంట్ సారంగం అన్నారు. ఇటుకాలపల్లి, నర్సింగాపురం, ఆకులతండాలో పత్తి, వరి, కంది పంటలను శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. వరిలో సుడిదోమ, గింజ మచ్చ తెగులు, నల్లి తదితర సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా రైతులకు సస్యరక్షణ చర్యలపై వివరించారు. తెగుళ్ల నివారణకు వ్యవసాయ అధికారులను సంప్రదించి మందులు పిచికారీ చేయాలని కోరారు. ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం కన్సల్టెంట్ సారంగం, ఏఈవో మండల భరత్, రైతులు పాల్గొన్నారు.




పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

## సీఎం కేసీఆర్‌తోనే దళితుల అభివృద్ధి సాధ్యం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 20: సీఎం కేసీఆర్‌తోనే దళితుల అభివృద్ధి సాధ్యమని తెలంగాణ దళిత ఫెడరేషన్ (టీడీఎఫ్) నియోజకవర్గ ఇన్‌చార్జి దబ్బెట శ్రీనివాస్ అన్నారు. ముగ్దుంపురంలో శుక్రవారం ఆయన తెలంగాణ దళిత ఫెడరేషన్ పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్రంలో దళిత సమాజానికి సముచిత స్థానం, రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని దళిత సమాజం బలపరుస్తుందన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం దళిత సమాజాన్ని ఐక్యం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి భూక్యా రవి, తెలంగాణ దళిత ఫెడరేషన్ మండల ఇన్‌చార్జి మేకల సదానందం, సుంకరి సాంబయ్య, సయ్యద్ బషీర్, కొయ్యల భాస్కర్, చేరుపల్లి రాజు, సుంకరి సురేశ్, సుంకరి రాము, రాజు, సాంబయ్య, శ్రీను, చిరంజీవి పాల్గొన్నారు.

### కరెన్సీ నోట్లతో అమ్మవారికి అలంకరణ



నర్సంపేట/నెక్కొండ/నర్సంపేటరూరల్, అక్టోబర్ 20: దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారు శుక్రవారం కాత్యాయని అవతారంలో దర్శనమిచ్చారు. పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో రూ. 2 లక్షల కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సరస్వతి పూజ చేశారు. వేమిశెట్టి శ్రీనివాస్ పుస్తకాలు అందించారు. నెక్కొండలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి పూజలు చేశారు. వేదపండితుడు శ్రవణ్‌శాస్త్రి చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు అందించారు. నర్సంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో 6వ రోజు దుర్గా మాతను సరస్వతిదేవిగా అలంకరించారు. భక్తులు నియమనిష్టలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.